మాగనూరు : వర్క్కూర్ గ్రామంలో గ్రామ సభలో అధికారులపై మండిపడుతున్న గ్రామస్తులు

గ్రామ సభలు.. గందరగోళం

ఎటు చూసినా నిలదీతలే..

మాగనూరు మండలం అమ్మపల్లిలో అధికారులను ప్రశ్నిస్తున్న మహిళలు

- ముగిసిన వార్డు, గ్రామసభలు
- జాబితాలపై అభ్యంతరాలు తెలిపిన ప్రజలు
- అనర్హుల ఎంపికపై వెల్లుబికిన ఆగ్రహావేశాలు
- సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రజాప్రతినిధులు
- మళ్లీ దరఖాస్తు చేసు కోవాలని అధికారుల సూచన

సంక్షేమ పథకాల అమలు కోసం నాలుగు రోజుల పాటు ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో నిర్వహించిన గ్రామ, వార్డు సభలు రణరంగాన్ని తలపించాయి. ఎక్కడ చూసినా అధికారులు, ప్రజాప్రతినిధుల నిలదీతలే దర్శనమిచ్చాయి. ఏడాది కిందటే ప్రజాపాలనలో దరఖాస్తులు, ఇంటి సభ్యులు వివరాలు తీసుకొని ఇప్పటి వరకు ఆన్‌లైన్ చేయకుండా ఇప్పుడొచ్చి మళ్లీ దరఖాస్తులు అడగటమేమిటని ప్రశ్నించారు. చాలా చోట్ల అనర్హుల పేర్లే లిస్టులో ఉన్నాయని మండిపడ్డారు. ప్రజల ఆగ్రహావేశాలను చూసి అధికారులు కొన్నిచోట్ల గ్రామ సభలనే రద్దు చేయాల్సి వచ్చింది. స్పష్టత లేకుండా ఎన్నిసార్లు దరఖాస్తులు చేయాలని ప్రజలు అడిగిన ప్రశ్నలతో అధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద సమాధానం లేకుండా పోయింది. ఏ గ్రామానికి వెళ్లినా, ఏ వార్డుకు వెళ్లినా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకు చేదు అనుభవమే ఎదురైంది.

– నమస్తే నెట్‌వర్క్, జనవరి 24

ఉన్నవారికే ఇండ్లు ఇస్తారా?

- అధికారులను నిల దీసిన ప్రజలు

మాగనూరు, జనవరి 24 : ఇల్లు ఉన్న వారికే మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారా.. ఇలాగైతే పేదలకు ఇంకేమిస్తారని ప్రజలు అధికారులను నిలదీశారు. శుక్రవారం మండలంలోని వర్క్కూర్, గురురావు లింగంపల్లి, అమ్మపల్లి, నేరడగందొడ్డి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రభుత్వం, అధికారుల తీరుపై మండిప డ్డారు. గ్రామ సభల్లో అర్హుల జాబితాను చదివి వినిపించగా, మీరు తయారు చేసిన లిస్టు కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు. అనర్హులను అధికార బలంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాపాలన దరఖాస్తులు గతంలో స్వీకరించి వాటిని ఆన్‌లైన్ చేయకుండా ఎన్ని సార్లు దర ఖాస్తులు తీసుకుం టారని నిల దీశారు.

ముచ్చింతలలో గ్రామ సభలో అధి కారులను నిల దీస్తున్న మాజీ ఎంపీపీ హర్ష వర్ధన్ రెడ్డి

ఎన్నికల కోసమే గ్రామసభలు

- మాజీ ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 24 : స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ సర్కారు గ్రామ సభలంటూ డ్రామాలా డుతుందని చిన్నచింతకుంట మాజీ ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కౌకుంట్ల మండలం ముచ్చింతలలో నిర్వహించిన గ్రామ సభలో ప్రభుత్వ పథకాలకు అర్హుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. ఇందుకు గ్రామస్తులు ఏ ప్రాతిపదికన అర్హులకు ఎంపిక చేశారని అధికారులను ప్రశ్నించారు. కాగా, పదేండ్లలో రేషన్ కార్డులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఇస్తున్నదని తాసీల్దార్ మాట్లాడడంపై మాజీ ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి అభ్యంతరం తెలిపారు. అధికారిగా ఉండి కాంగ్రెస్ నాయకుడిలా మాట్లాడ మేమిటని ప్రశ్నించారు. కురుమూర్తి ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మధ్యలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. అలాగే పుట్టపల్లిలో అనర్హులను ఎంపిక చేశారంటూ గ్రామస్తులు అధికారులపై తిరగబడ్డారు.

అన్నాసాగర్‌లో బీఆర్‌ఎస్ నాయకుడిని బయటకు తరలిస్తున్న పోలీసులు

అన్నాసాగర్, మద్దిగట్లలో అధికారులతో వాగ్వాదం

భూత్పూర్, జనవరి 24 : సంక్షేమ పథకాల జాబితాలో తమ పేర్లు లేవని మండలంలోని అన్నాసాగర్, మద్దిగట్ల గ్రామాల్లో ప్రజలు అధికారులను నిల దీశారు. శుక్రవారం అన్నాసా గర్‌లో ఎంపీడీవోతో తమ పేర్లు లేవని ప్రజలు అధికారులను అడుగగా, సమాధానమివ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ నాయకుడు ఆల శ్రీకాంత్‌రెడ్డి మాట్లా డుతుండగా ఎస్సై చంద్రశేఖర్, పోలీసులు అడ్డుకున్నారు. మద్దిగట్లలో అర్హుల జాబితా చదు వుతుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. పోలీసులు చొరవ చేసుకొని బీఆర్‌ఎస్ నాయకుడు నర్సిం హరెడ్డిని అడ్డుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ రెహమాన్, బీఆర్‌ఎస్ నాయకులు చెన్నయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

కోడూర్ గ్రామసభలో అధి కారులు ప్రశ్ని స్తున్న ప్రజలు

అధికారులను నిలదీసిన కోడూరు, దివిటిపల్లి గ్రామస్తులు..

పాల మూరు, జనవరి 24 : మహబూ బ్‌ న గర్ రూరల్ మండలంలోని కోడూరు, దివిటిపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభల్లో అధికారులను గ్రామస్తులు నిల దీశారు. తాసీల్దార్ సుందర్‌రాజ్, ఎంపీడీవో కరుణశ్రీ జోక్యం చేసుకొని అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్, ఏఈ సతీశ్, ఈసీ అంజత్, ఏఈవో హన్మంతు, కృష్ణకాంత్, టీఏ కవిత, రాజీవ్‌రెడ్డి, డీటీ సువర్ణ, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిన్నారంలో అధి కారులతో వాగ్వివాదానికి దిగిన గ్రామ స్తులు

అనర్హులకేనా సంక్షేమ పథకాలు..

- అధికారులను నిలదీసిన జిన్నారం గ్రామస్తులు

మరికల్, జనవరి 24 : ప్రభుత్వం అర్హులకు సంక్షేమ పథకాలను ఇవ్వకుండా అనర్హులకే ఇస్తున్నారని శుక్రవారం జిన్నారంలో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. గతంలో దరఖాస్తులు చేసుకున్న వారికి పింఛన్‌లు ఇవ్వ లేదని, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులే ఎక్కువగా ఉన్నారని, అర్హులపేర్లు లేవని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. అలాగే మద్వార్ గ్రామంలో వెయ్యిఇండ్లు ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు ప్రకటించిన జాబితాలో 750 మంది పేర్లు ఉండడం విశేషం.

చిన్నపొర్లలో రచ్చ రచ్చ..

ఊట్కూర్, జనవరి 24 : మండలంలోని చిన్న పొర్ల గ్రామసభ సభ రచ్చరచ్చయ్యింది. అధికారులు ప్రకటించిన జాబితాలో పేర్లు లేక పోవడంతో ప్రజలు తిరుగుబాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం గతంలో సర్వే దరఖాస్తు ఫారాలు పూర్తి చేసి అధికారులకు అందించామని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు తమ పేర్లు జాబితాలో లేకుండా చేశారని ఏవో గణేశ్‌రెడ్డిని నిలదీశారు. మరో పక్క వేదికపైకి కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌ను ఎందుకు ఆహ్వానించారని బీఆర్‌ఎస్ నాయకులు అనీల్ కుమార్‌రెడ్డి, ఇర్షద్, శ్రీనివాస్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు హుస్సేన్ సైతం మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, సంక్షేమ పథకాల జాబితా తయారీ విషయంలో గ్రామ సభ నిర్వ హణకు సంబం ధించిన సమాచారాన్ని వారికి మాత్రమే ఇస్తున్నారని కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా ఉన్న తనకు సమాచారం ఎందుకు ఇవ్వ లేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు ప్రదర్శనకు ఉంచిన సంక్షేమ పథకాల జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయని, సమాధానం చెప్పిన తర్వాతనే సమావేశం నిర్వహించాలని గ్రామస్తులు పట్టుపట్టడంతో గంట తర్వాత పోలీసులు కలుగజేసుకుని దరఖాస్తులు అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు హుస్సేన్

నిరంజన్ కుటుంబానికి అండగా ఉంటా

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, జనవరి 24 : మండలంలోని కొల్లూరుకు చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు నిరంజన్ కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం అర్ధరాత్రి నిరంజన్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నిరంజన్ ఇంటికి వెళ్లి భౌతికకాయంపై పూలమాల వేసి నివా ళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నిరంజన్ ఇద్దరు పిల్లల చదువులకు శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు శీనయ్య, అనంతయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు తాహేర్, నాయకులు చందర్‌నాయక్, రఘుగుప్తా, రాజు, రఘుగౌడ్, ఖాజా, చెన్న కేశవులు, నాగ అంజయ్య, కృష్ణగౌడ్, వెంకటయ్య, నరేశ్, రవి తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న లక్ష్మారెడ్డి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Thatichetti Ananthamma W/o Thatichetti Kistaiah, aged 52 years, Occ: House hold, R/o H.No.2-18, Mohammadabad Village and Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel or residential house No.2-2/58, an extent of 97.16 Sq.Yards, RCC roof Plinth area 576.37 Sq.fts., situated within the limits of Mohammadabad Village & Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 3 ft. sheri and House of Ramulu, **West:** Way and House of C. Satyamma, **North:** 3ft. sheri and House of C.Chennamma, **South:** 3ft. sheri and House of T. Balchander.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Saklapuram Balaiah S/o Saklapuram Buchanna, aged 46 years, Occ: Business, R/o H.No.3-62, Laxmipally Village, Devarkadra Mandal, Mahabub nagar, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house No.3-85, an extent of 179.16 Sq.yards, Tin Shed roof Plinth area 200 Sq.fts situated within the limits of Laxmipally village, Devarkadra Mandal, Mahabubnagar **Bounded by: East:** 3ft Sheri, **West:** Gram Panchayath road, **North:** 3ft Sheri & House of C. Anjaneyulu, **South:** Gram Panchayath road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Padma Yadav W/o G.Gangaiah, aged 32 years, Occ: Agriculture, R/o lot No.12, Kismathpur Village, Rajendranagar Mandal, R.R. Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house No.2-5, an extent of 128.44 Sq.yards, RCC roof Plinth area 952 Sq.fts situated within the limits of Nandigama village, Maddur Mandal, Narayanapet Dist. **Bounded by: East:** C.C Road, **West:** C.C Road, **North:** Sheri House of Mallappa, **South:** House of Sajana.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నారాయ ణపేట రూరల్, జనవరి 24 : జాతీయ ఓటర్ల దినోత్సవం, రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలను జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, డీఈవో గోవిందరా జులు పరి శీలించారు. గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్య క్రమంలో సెక్టోరల్ అధికారి రాజేం ద్రకుమార్, యాదయ్యశెట్టి, ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, కనకప్ప ఫోరం నాయకులు, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327009-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

నవా బ్‌పేట, జనవరి 24 : మండలంలోని కారుకొండ, నవాబ్‌పేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో రగడ చోటుచేసుకున్నది. కారుకొండలో ఎంపీవో భద్రూనాయక్ అధ్య క్షతన గ్రామసభ ప్రారం భించి, లబ్ధిదారుల పేర్లు చదువుతుండగానే కొంతమంది బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు స్పందించి చదివే పేర్లన్నీ మంజూరైనవేనా లేక ఉత్తగానే చదువుతున్నారా అంటూ అధికారులను ప్రశ్నించారు. దీంతో అక్క డున్న కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదానికి దిగారు. అసలైన లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేయకుండా అనుకూల మైనవారికే మంజూరు చేస్తారా అంటూ ధ్వజమెత్తారు. దీంతో ఎస్సై విక్రమ్, సిబ్బంది అక్కడికి చేరుకొని వారిని వారించారు. గ్రామస భలో అల్లరి చేస్తే బైండోవర్ కేసులు చేయాల్సి వస్తుందని ఎస్సై హెచ్చరించారు. అలాగే నవా బ్‌పేటలో సైతం తాసీల్దార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వ హిస్తుండగా గ్రామస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు ఇండ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా ఎంత మందికి మంజూరయ్యాయని ప్రశ్నించడంతో ఇదే సమయంలో అధికార పార్టీ నాయకులు కల్పించుకోగా, వాగ్వాదం చోటుచేసుకున్నది.

ఇదే అదునుగా భావించి సమాచారం చెప్పకుండానే అధికారులు సమావేశం ముగించారు. అ లాగే మండలంలోని గురుకుంట, వెంక టేశ్వరతండా, హన్మసానిపల్లి, రుద్రారం, బట్టోనిపల్లితం డాల్లో సైతం అధికారులు గ్రామస భలు నిర్వ హించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాంనాయక్, డీటీ గాయ త్రి, ఏపీవో జ్యోతి, ఏపీఎం జీవరత్నం పాల్గొన్నారు.

కారుకొండ గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలను వారిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ సురేశ్

బాలల హక్కులను కాపాడాలి

- జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాపి రెడ్డి

మహబూ బ్‌ న గర్, జనవరి 24 : బాలల హక్కులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపి రెడ్డి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పోలీస్ లైన్ హైస్కూ ల్‌లో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లా డారు. బాలల హక్కులు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై సూచనలు చేశారు. బాలికలను చిన్నచూపు చూడవద్దని, ఏ సమస్య వచ్చినా అండగా ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని, ఎవ రైనా ఇబ్బంది పెడితే 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికల హక్కులను హరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ మహి ళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. పౌష్టికా హారం, విద్య, ఆరో గ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులు పాడిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం, విద్యాశాఖ ఏఎంవో శ్రీనివాస్, బార్ అసో సియేషన్ సెక్రటరీ రామ్‌నాథ్ గౌడ్, సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్, హెచ్‌ఎం జయశ్రీ, చైల్డ్‌ఫ్రెండ్లీ కమిటీ సభ్యులు యాదయ్య, నాగభూషణం, శివన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కోర్టు న్యాయమూర్తి పాపిరెడ్డి

ఏకాగ్రత అవసరం

నారాయ ణపేట రూరల్, జనవరి 24 : వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతను కలిగి అప్రమత్తంగా వ్యవ హరిస్తే ప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని ఆర్డీవో రాంచందర్ నాయక్, డీఎస్పీ లింగయ్య, ఆర్డీవో మేఘూగాంధీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి మానవ హారం నిర్వ హించారు. అనంతరం డిపో ఆవరణలో డీఎం లావణ్య అధ్యక్షతన డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమడ్రైవర్లకు సన్మానించారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్సై వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

పాలమూరు నీటి తరలింపు అడ్డుకోవాలి

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 24 : పాల మూరు–రంగారెడ్డి నీళ్లను కుట్ర పూరితంగా తరలించుకుపోవ డానికి నల్ల గొండ నేతలు ఎత్తు గడలు వేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని పాల మూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధుల అసమర్థత కార ణంగా మనకు దక్కాల్సిన సాగునీటిని నల్ల గొండకు తరలించుకు పోవడా నికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేవలం నల్లగొండ జిల్లాకు మాత్రమే నీటిపారుదల శాఖ మంత్రి కాదన్న విషయాన్ని గుర్తెరుగాలన్నారు. పాలమూరుకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండి ఇక్కడి ప్రజలకే అన్యాయం చేయడం సరికాదన్నారు. ఉమ్మడి పాల మూరు రైతులు పాల మూరు–డిండి నీటి తరలింపును అడ్డు కోవ డానికి పోరా డాలని పిలు పునిచ్చారు.

తల్లిదండ్రుల ఆలోచన ధోరణి మారాలి

నారాయ ణపేట టౌన్, జనవరి 24 : ఆడపిల్లలపై తల్లిదండ్రుల ఆలోచన ధోరణి మారాలని సీనియర్ సివిల్‌జడ్జి, లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వింద్యానాయక్ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లా డారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి మహ్మద్‌ఉమర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్, డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ నాగేశ్వరి, నందూ నామాజీ తదితరులు పాల్గొన్నారు.

బాలికల దినోత్సవం

దామరగిద్ద, జనవరి 24 : మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో మహి ళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు రాంరెడ్డి, అనిత, విజయ్ ఉన్నారు.

రెమ్యునరేషన్ ఇవ్వాలి

మరికల్, జనవరి 24 : కులగణన సర్వేచే సిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యునరేషన్ ఇవ్వాలని శుక్రవారం ఎంపీవో పావనికి పీఆర్‌టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు.

గ్రామసభలు ఎన్నికల స్టంట్

ధన్వాడ, జనవరి 24 : గ్రామసభలు నిర్వహణ ఎన్నికల స్టంట్ అని చర్లపల్లి మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మణ్‌రావు, లక్ష్మారెడ్డి, రాజులు విమర్శించారు. శుక్రవారం చర్లపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుపేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్య పెడుతుందన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే..

మద్దూర్ (కొత్తపల్లి), జనవరి 24 : ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు తదితర పథకాలకు గతంలోనే దరఖాస్తులు స్వీకరించి ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలో వి లేకరులతో మాట్లాడుతూ.. అర్హులకు కా కుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే పథకా లు ఇస్తున్నారన్నారు. ఎన్నికల కోసమే కొత్త డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.

తప్పుడు జాబితాలు.. నిలదీతలు

కృష్ణ, జనవరి 24 : లబ్ధిదారుల ఎంపికలో తమ పేర్లు లేక పోవడంతో దర ఖాస్తులు దారులు అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. గతంలో దర ఖాస్తు చేసుకున్నా జాబితాలో తమ పేర్లు రాలేదని శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. సభలో చదివే జాబితా అర్హులది కాదని, అర్హులను ఎంపిక చేయకపోతే సహించేది లేదన్నారు.

ప్రజలకు ఇబ్బందులు రానీయొద్దు

జడ్చర్ల, జనవరి 24 : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత పర్యటించా రు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద విద్యు త్‌లైట్లు లేకపోవడంతో రాత్రివేళ చీకటిగా ఉందని పట్టణ ప్రజలు చెప్పడంతో కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి పరిశీలించారు. లైట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదేవి ధంగా బాదేపల్లి ఉన్నత పాఠశాలలో తాగేనీటి బోరు చెడి పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త మోటర్ బిగించాలని సిబ్బందికి సూచించారు. అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. గాంధీ విగ్రహం వద్ద పైప్‌లైన్ లీకేజీని త్వరగా అరికట్టాలని సూచించారు. 13వ వార్డులో ఏర్పాటు చేసి పార్కులో తగిన వసతులు సమ కూర్చాలని చెప్పారు. మహిళా సంఘం భవనాన్ని త్వరలోనే ప్రారం భించాలని కాంట్రాక్టర్‌కు తె లిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాం త్‌రెడ్డి, రాజు, నందకిశోర్‌గౌడ్, నాయకులు మురళి, నర్సింహయాదవ్, వెంకటేశ్ ఉన్నారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

మూసాపేట, జనవరి 24 : నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై వేణు హెచ్చరించారు. మండలంలోని జానంపేటలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగా హన సదస్సు నిర్వ హించారు.

రూ.2లక్షలు విరాళం

మూసాపేట, జనవరి 24 : మండల కేంద్రంలోని రామ స్వామి కొండపై వెలిసిన రామలిం గేశ్వర స్వామి ఆలయానికి వేముల సింగరేణి విశ్రాంత జనరల్ మేనేజర్ ఏడుదొడ్ల విజయ రాంరెడ్డి రూ.2 లక్షలు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

ఉత్తీర్ణతకు కృషి చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి 24 : ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్ విద్య నోడల్ అధికారి సుదర్శన్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇంటర్ విద్యా నోడల్ అధికారి కార్యాలయంలో గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పళ్ళరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, జనరల్‌సెక్రటరీ పరశురాములు, కోశాధికారి రాజేశ్, సమన్వయకర్త రాంరెడ్డి పాల్గొన్నారు.